

మాట్లాడుతున్న కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్‌రావు

# నేలను సంరక్షించుకోవాలి

- కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రావు

త్రిపురారం, డిసెంబర్ 5: నేలను సంరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని కంపసాగర్ కేవీకే ఆధ్వర్యంలో ప్రపంచ మృత్తికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. త్రిపురారం మోడల్ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తగ్గిపోతున్న సాగు నీటి వనరులను ఎలా కాపాడుకోవాలో వివరించారు. అలాగే మృత్తికా దినోత్సవం ప్రాధాన్యతను తెలియజేశారు. నేలను సంరక్షించుకోవడంలో రైతులు ఆచరించాల్సిన పద్ధతులు, పాటించాల్సిన విషయాలు తెలిపారు. విద్యార్థులు రాబోయే రోజుల్లో నేల పరిరక్షించకపోతే కలుషితమైన నీరు, గాలి, ఆహారం తయారవుతుందన్నారు. ఈ విషయాలను అందరికీ చేరవేయాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల, కేవీకే శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, రాములమ్మ, పల్లవి, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

త్రిపురారం, డిసెంబర్ 5: తుపాను కారణంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మూడు రోజుల పాటు రైతులు అప్రమత్తంగా ఉండాలని కంపసాగర్ కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నందున ఇప్పటికే వరి కోతలు కోసినన రైతులు ధాన్యాన్ని ఎత్తుగా ఉన్న ప్రదేశంలో నిల్వ ఉంచాలని, ఎకరం కుప్పకు 40 కిలోల కల్లుఉప్పును కుప్పపై చల్లి టార్పాలిన్ పట్టాను కప్పి ఉంచుకోవాలని సూచించారు. ధాన్యాన్ని మార్కెట్‌యార్డులకు తరలించడాన్ని వర్షాలు తగ్గేవరకు వాయిదా వేసుకోవాలని, గింజలు మొలకెత్తకుండా ఉండేందుకు 50 గ్రాముల ఉప్పును ఒక లీటర్ నీటికి కలిపి తడిసిన వరి కంకులపై పిచికారీ చేయాలని పేర్కొన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షం నీటితో రైతులు నారుమడులు తయారు చేసుకోవచ్చని తెలిపారు. మూడు రోజులపాటు ఎప్పటికప్పుడు పంటను పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. అవసరమైతే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.



మాట్లాడుతున్న ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు

# బీఆర్‌ఎస్ కార్యకర్తలు ప్రజల మధ్యే ఉండాలి

- ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు

గుర్రంపోడు, డిసెంబర్ 5: బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజలమధ్యే ఉండి వారి సమస్యల పరిష్కారానికి పోరాడాలని ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు కోరారు. మంగళవాం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కి అండగా నిలిచిన నాయకులకు, కార్యకర్తలు, ఓటర్లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, నేటి ఓటమి రేపటి గెలుపునకు నాంది అన్నారు. కార్యకర్తలు ప్రజలతో మమేకమై ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గజ్జల చెన్నారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్ రావు, మండల ఉపాధ్యక్షులు వెలుగు రవి, మక్కపల్లి సర్పంచ్‌లు మునికుంట్ల విజయ బాల్ రెడ్డి, వడిత్య రజితనాగరాజు, ఎస్సీ సెల్ నాయకులు తరి వెంకటయ్య, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి మేడి వెంకన్న, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు వనమాల మహేందర్, పూల సహదేవ్, వెలుగు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అనగాష్టమి వ్రతం

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 5 : పట్టణ శివారు రైల్వేస్టేషన్ కాలనీలోని సాయిదత్త ఆశ్రమంలో మంగళవారం అనగాష్టమి వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నరేందర్ అఖండ జ్యోతిని వెలిగించి వ్రతాన్ని ప్రారంభించారు. గురుస్వామి జానకిరాముడు పర్యవేక్షణలో సామూహికంగా వ్రతాన్ని నిర్వహించారు. పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సోమయ్య, మట్టయ్య, అంజిబాబు, శ్రీనివాస్‌బాబు పాల్గొన్నారు.



శ్రీసాయిదత్త ఆశ్రమంలో అనగాష్టమి వ్రతంలో పాల్గొన్న భక్తులు

## విద్యార్థులకు జర్కిన్లు అందజేత

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 5 : మండలంలోని జప్తివీరప్పగూడెం ప్రాథమిక పాఠశాలకు చెందిన 40 మంది విద్యార్థులకు స్కూల్ హెచ్ఎం అల్లం అనంత రెడ్డి రూ.15 వేలు విలువ చేసే జర్కిన్లను అందించారు. మంగళవారం వాటిని ఎంపీపీ నూకల సరళాహన్మంతరెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులకు క్రీడా దుస్తువులను బహూకరించిన హెచ్ఎంను ఆమె అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పేలప్రోలు తిరుపతమ్మ, ఎంఈఓ మాలోతు బాలాజీనాయక్, ఉపాధ్యాయులు శ్రవణ్, వెంకన్న, వెంకటేశ్వర్లు, యాదగిరి పాల్గొన్నారు.



విద్యార్థులకు జర్కిన్లు అందిస్తున్న ఎంపీపీ సరళాహన్మంతరెడ్డి

## జాతీయ సెమినార్‌కు ఆహ్వానం

రామగిరి, డిసెంబర్ 5 : నల్లగొండ పట్టణ శివారులోని చర్లపల్లిలో గల సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 'కాంటెంపరరీ ఇష్యూస్ ఇన్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్' అనే అంశంపై కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో రెండ్రోజుల పాటు జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నట్లు కళాశాల కామర్స్ విభాగం హెచ్ఓడీ, సెమినార్ కన్వీనర్ అపర్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెమినార్‌లో పాల్గొనే అధ్యాపకులు, విద్యార్థులు, ఇతరులు జనవరి 13, 2024లోగా rdcwnlgns2024@gmail.com అబ్‌స్ట్రాక్ పంపించాలని కోరారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి సహకారంతో ఫిబ్రవరి 16, 17, 2024లో కళాశాలలో సెమినార్ నిర్వహణ ఉంటుందని వెల్లడించారు. అదేవిధంగా సెమినార్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకునే వారు https://forms.gle/rTpNy3PLqjjDDRfYAలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. సెమినార్‌లో ఉత్తమ పేపర్ అందచేసిన వారి టాపిక్స్‌ను ఐఎస్‌బీఎన్, ఐఎస్ఎస్ఎన్ గుర్తింపు ఉన్న పబ్లికేషన్‌లో ప్రచురించనున్నట్లు తెలిపారు.

# మల్లు వెంకట నర్సింహారెడ్డికి నివాళి

రామగిరి, డిసెంబర్ 5: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మల్లు వెంకట నర్సింహారెడ్డి 19వ వర్ధంతిని మంగళవారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవనంలో నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాశం, పుచ్చకాల నర్సిరెడ్డి పాల్గొన్నారు.



నల్లగొండలో ఎంవీఎన్‌కు నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

### ఎంవీఎన్ కృషి మరవలేనిది

చిట్యాల : స్థానిక సీపీఎం కార్యాలయంలో ఎంవీఎన్ రెడ్డి చిత్రపటానికి సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల, మేక అశోక్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, బొజ్జ చినవెంకులు, అవిశెట్టి శంకరయ్య, ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, మల్లం మహేష్, జిట్ట సరోజ, జెల్లెల పెంటయ్య పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్విజ్ పోటీల్లో కోదాడ విద్యార్థుల ప్రతిభ

కోదాడరూరల్, డిసెంబర్ 5: కార్గిల్ విజయోత్సవాల సందర్భంగా జాతీయ స్థాయిలో ఢిల్లీలో 'బాటిల్ ఆఫ్ మైండ్స్' పేరుతో నిర్వహించిన క్విజ్ పోటీల్లో కోదాడకు చెందిన తేజ విద్యాలయ విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. ఈ పోటీలలో దేశ వ్యాప్తంగా 32,441 పాఠశాలలు పోటీపడుతుండగా సోమవారం నిర్వహించిన ఫైనల్ పోటీల్లో తేజ పాఠశాల విద్యార్థులు 6వ ర్యాంకు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారికి ఆర్మీ వైఫ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు ప్రేరణపాండే రూ.2,90,000 వేల చెక్కుతో పాటు, 5 ట్యాబ్‌లు, సర్టిఫికెట్లు అందించినట్లు తెలిపారు.



ప్రైజ్‌మనీ అందుకుంటున్న విద్యార్థులు

## పాటిమట్లలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

మోత్కూరు, డిసెంబర్ 5 : మండలంలోని పాటిమట్లలో రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మనోజుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ చలితీవ్రత పెరగడంతో వృద్ధులు ఇబ్బంది పడొద్దనే దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. దాతలను పలువురు అభినందించారు. కార్యక్రమంలో గౌడసంఘం అధ్యక్షుడు రాచకొండ కనకయ్య, మల్లయ్య, వెంకటేశ్, రాజు, రేగటి నర్సయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
COMMERCIAL PLOT MAIN ROAD 12X60 PEDDAVOORA (HLIYA TO 14 KM) NALGONDA DIST. CON : 9247272429.

WANTED
★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

NLG-
వధువు కావలెను
అమ్మాయి కావలెను: 1వ అన్ని కులాలు, కోమట్ల అబ్బాయి 35 M.Sc., M.Ed ప్రైవేటు లెక్చరర్ రోజు 700, ఆస్తి 30 లక్షలు, నల్లగొండ. 9121325068.

NLG-
WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314356-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
(గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196